రైతులను ఆదుకునేది బీఆర్‌ఎస్


జిల్లాకేంద్రంలో ఓటు వేయాలని కార్మికులను కోరుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


అప్పన్నపల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్/మహబూబ్‌నగర్ రూరల్/మహబూబ్‌నగర్ న్యూటౌన్/మహబూబ్ నగర్ మున్సిపాలిటీ: రైతులను ఆదుకునేది బీఆర్ ఎస్ ప్రభుత్వం మాత్రమేనని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు సమీపంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వివిధ కార్ల కంపెనీలు, బైక్ షోరూం లు, ఆటోమొబైల్ షాపులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతుబంధును ఆపేసి అన్నదాతల కడుపుపై కొట్టిన కాంగ్రెస్ పార్టీకీ తగిన గుణపాఠం చెప్పాల న్నారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలం టే మరోసారి తనను గెలిపించాలని కోరారు. బీఆర్ ఎస్‌కు ఓటు వేస్తే మరింత అభివృద్ధి జరుగుతుంద ని, భవిష్యత్తులో వ్యాపారాలు ఇంకా పెరుగుతాయ న్నారు. కాగా, రాత్రి అప్పన్నపల్లిలోని ఆంజనే యస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరిం చుకుని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సి పల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్‌చైర్మన్ తాటి గణే ష్‌కుమార్, కౌన్సిలర్లు కోట్ల నర్సింహులు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి మరింత కాలం జరగా ల్సిన అవసరం ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. యాజమాన్యాలు, ప్రైవేటు సంస్థల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

దేశంలో గానీ.. రాష్ట్రంలో గానీ కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. అలాంటి ఆ పార్టీ నేతలు ఇక ప్రజలకేం గ్యారెంటీలు ఇస్తారని ఎద్దేవా చేశారు. సోమవారం మండల పరిధిలోని కోడూర్ తండా, తెలుగుగూడెం, అల్లీపూర్ గ్రామాల్లో మం త్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇంటిం టికీ వెళ్లి బీఆర్‌ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభి వృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. ప్రజలు 11 సార్లు అవకాశం ఇచ్చినా వారికి పావలావంతు కూడా మేలు జరగలేదని ధ్వజమెత్తారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు తాము అభివృద్ధి చేస్తామంటూ ముందుకు వస్తుండడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గత పదేళ్లలో మహబూబ్‌న గర్ నియోజకవర్గంలో ఎప్పుడూ లేని విధంగా అభి వృద్ధి జరిగిందని అన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున నిధులు మంజూరు చేయించినట్లు తెలి పారు. ముడా డైరెక్టర్ ఆంజనేయులు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ నర్సిములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ పట్టణంలోని వార్డు నెం. 24 బీఆ ర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు హామెద్ షేక్, ఉపాధ్యక్షుడు నూరుల్లా, యువత అధ్యక్షుడు అబిద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీం, ఖాజా ఖాన్, బాబా, మథిన్, నయీం, అంజాద్ సహా సుమారు 25 మంది మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో అధికార పార్టీలో చేరారు.

బీసీ సంక్షేమ సంఘం మద్దతు

పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థుల విజయానికి సమాయత్తంలో భాగంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలం గాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. సోమవారం జిల్లా కేం ద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, కార్యదర్శి సుధాకర్, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కోడూర్ తండాలో ప్రచారం చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్


మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగం వింటున్న ప్రజలు

విద్య, ఉపాధి కల్పనే లక్ష్యం



స్టేషన్ మహబూబ్‌నగర్: నియోజకవర్గంలో విద్యా, ఉపాధి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లా డారు. మహబూబ్‌నగర్ భవిష్యత్తుకు అనుగుణం గా మేనిఫెస్టో రూపొందించామని, తెలిపారు. నాయకులతో కలిసి విడుదల చేశారు. ఎన్‌పీ వెంక టేశ్, రాజేందర్‌రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు. మహబూబ్‌నగర్‌తో విడదీయలేని అనుబంధముందని బతుకమ్మ హీరో సినీహీరో ఎం.విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యెన్నం తరఫున ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పలువురు ఘనంగా సన్మానించారు.

బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలి



కోయిల్‌కొండ: అభివృద్ధి కోసం ప్రజలు బీఆర్‌ఎస్ అండగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వ హించిన బీఆర్‌ఎస్ పార్టీ రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజ లకు బీఆర్‌ఎస్‌తోనే సుస్థిర పాలన అందుతుందని ఆయన అన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రా జేందర్‌రెడ్డి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త రవీందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కృ ష్ణయ్య, మాజీఎంపీపీ అర్జుమాన్‌పాతిమా, విద్యా సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బచ్చిరెడ్డి, మొగులయ్య, గోరిసతీష్, రాజ్‌కుమార్, లక్ష్మీనారా యణ, శ్యాంసుందర్, పానుగంటినాగేశం తదిత రులు పాల్గొన్నారు.

కొల్లూర్ కోసం సీఎంతో మాట్లాడతాం

నవాబుపేట/బాలానగర్/జడ్చర్ల: కేసీఆర్ సర్కార్ వస్తేనే తాజాగా కొనసాగుతున్న పథకాలు ఉంటా యని.. కాంగ్రెస్ మాయమాటలు నమ్మకుండా.. బీఆర్‌ఎస్‌కే ఓటేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. సోమవారం నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయా చోట్ల ప్రజల నుద్దేశించి మాట్లాడారు. కొల్లూర్ మండలం కోసం ప్రత్యేకంగా సీఎం కేసీఆర్‌తో మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ఓటేస్తే కష్టాలు తప్పవ న్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో నవాబుపేట మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీంద ర్‌రెడ్డి, ఎంపీపీ అనంతయ్య, టీజీసీసీ చైర్మన్ వాల్యా నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వెంకట చారి, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, సింగిల్‌విండో చైర్మెన్ సుద ర్శన్‌గౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి

పేదల భూములు కాజేసేందుకే ధరణి

రాజాపూర్/నవాబుపేట: గ్రామాల్లో పేద ప్రజల పేర ఉన్న భూములను అధికార పార్టీ నాయకులు కాజేసేందుకే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చిందని జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం పల్లుతండా, కల్లెపల్లి, అగ్రహారంపొట్లపల్లి, బీబీనగర్, ఈద్గా న్‌పల్లి, మల్లెపల్లి రాయపల్లి, ముదిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహిం చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని అన్నారు. బీఆర్‌ఎస్ కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టిందని అన్నారు. తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఆయా కార్యక్ర మాల్లోమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రఘువీర్‌రెడ్డి, నాయకులు వెంకటే శ్వర్‌రెడ్డి, నరహరి, రాములుగౌడ్, కృష్ణయ్య గోవర్ధన్‌రెడ్డి, దుశ్యంత్‌రెడ్డి, రాంచంద్రయ్య, బంగ్లరవి, ఆనంద్, అంజనేయులు పాల్గొన్నారు.


రాజాపూర్ మండలం కల్లేపల్లి గ్రామంలో మాట్లాడుతున్న అనిరుధ్‌రెడ్డి

48గంటల పాటు మద్యం దుకాణాల బంద్

మహబూబ్‌నగర్ క్రైం: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగ ళవారం సాయంత్రం 5గంటల నుంచి 30న సాయంత్రం వరకు జిల్లాలో ఉన్న మద్యం దుకాణాలు మూత పడ నున్నాయి. పోలింగ్ జరుగుతున్న రోజు ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా ఉండటానికి ఎన్నికల నిబం ధనల ప్రకారం 48గంటల పాటు లిక్కర్ షాప్‌లు మూయి స్తారు. ఒకవైపు పోలీసులు, మరోవైపు ఆబ్కారీ పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఎక్కడి అక్కడ తనిఖీలు చేస్తున్నా ఆయా నియోజకవర్గాలకు మద్యం సరఫరా అవు తోంది. ప్రతి రోజు గ్రామాల వారీగా నాయకుల మద్యం, మాంసంతో విందు ఏర్పాటు చేస్తున్నారు. అన్ని శాఖల అధి కారులు ఉండే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోనే ఏకంగా ఇళ్లలోనే మద్యం నిల్వలు ఉంచి ఓటర్లకు రాత్రి సమయం లో పంపిణీ చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారుల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ అక్రమ మార్గాల్లో ఇతర రాష్ట్రాల నుంచి సైతం మద్యం కాటన్లను బారీగా జిల్లాకు దిగుమతి చేయడం జరుగుతోంది. గుట్టుగా గ్రామాల్లో బెల్టు దుకా ణాలు సైతం నడిపిస్తున్నారు.

సాగునీరు అందించడమే లక్ష్యం

INTERVIEW

- రాజకీయాల్లోకి అందుకే వచ్చా..
- 'పాలమూరు – రంగారెడ్డి' నీటితో రైతుల పాదాలు కడుగుతా
- మూడు మండలాల ఏర్పాటుకు కృషి
- నారాయణపేటను ఎంతో అభివృద్ధి చేశా.. చేస్తా
- ప్రజాదరణతో హ్యాట్రిక్ సాధిస్తా
- 'సాక్షి'తో బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


'సాక్షి'తో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: 'నియోజకవర్గంలో ప్రతి ఎకరాకి సాగునీరు అందించ డమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చా.. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నారాయణపేట జాయమ్మ చెరువుకు సాగునీరు తీసు కువచ్చి రైతుల పాదాలు కడుగుతా.. నియోజకవర్గ ప్రజల డిమాండ్ మేరకు నారాయణపేట, దామరగిద్ద, కోయిలకొండ మండ లాల్లో ఒక్కొక్కటి చొప్పున మూడు మండలాల ఏర్పాటుకు కృషిచేస్తా.. బీఆర్‌ఎస్ నూతన మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాం.. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా నవంబర్ 30న జరిగే అసెం బ్లీ ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావడం ఖాయం.. ప్రజలు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపేందుకు సిద్ధంగా ఉన్నారు..' అని నారాయ ణపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

రూ.554.39 కోట్ల పనులు పురోగతిలో..

జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలో రూ.554.39 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయి. రూ.56 కోట్లతో జిల్లా ఆస్పత్రి, రూ.55 కోట్లతో నూతన కలెక్టరేట్, రూ.8.65 కోట్లు కలెక్టర్ క్వార్టర్స్, రూ.38.60 కోట్లతో ఎస్పీ కార్యాలయం, రూ.3 కోట్లతో నారాయణపేట రూరల్ పోలీస్‌స్టేషన్, రూ.7 కోట్లతో మరికల్ మండల కాంప్లెక్స్ నిర్మాణాలు కొనసాగుతు న్నాయి. రూ.30 కోట్లతో కోయిల్‌సాగర్ లెఫ్టుకెనాల్ లైనింగ్ పనులు, రూ.68.02 కోట్లతో చెక్‌డ్యాంల నిర్మాణం, మెడి కల్ కళాశాలకు రూ.180 కోట్లు, ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు రూ.4.50కోట్లు మంజూరు చేశాం. ఈ అభివృద్ధి పనులన్నీ మరో ఏడాదిలోపు పూర్తి అయి వినియోగంలోకి రాను న్నాయి. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ జనమంతా బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారు. మరో ఆరు రోజుల్లో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే. ఇందులో ఎలాంటి సందేహం లేదు..' అని సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు.

రూపురేఖలు మార్చా..

ప్రత్యేక రాష్ట్రం రాక ముందు నారాయణపేట ఎట్లా ఉండే.. తెలంగాణ వచ్చిన తర్వాత బం గారు తెలంగాణ దిశగా సీఎం కేసీఆర్ నేతృ త్వంలో పదేళ్లగా నారాయణపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తనవంతు కృషి చేశా. ఆలయాలు, దర్గా–ఈ ద్గాల అభివృద్ధికి దాదాపు రూ.2వేల కోట్లు, 1200మందికి దళితబంధు కింద రూ.120కోట్లు, 97,278,58 మందికి ఉచితంగా కంటి పరీక్షలు, 24,908మందికి కేసీఆర్ కిట్లు, ఆరు దశాబ్దాల కల అయిన రోడ్డు విస్తరణను రూ.28.50కోట్లతో చేశాం. మిషన్‌కాకతీయ పథకం కింద రూ.52కోట్లతో 315 చెరువులు మరమ్మతు, పూడిక తీసి 13,705 ఎకరాలు సాగులోకి వచ్చేలా చేశాం. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద రూ.లక్ష చొప్పున 10,885 మందికి సాయం, రూ.138.29 కోట్ల వ్యయంతో మంచినీటి పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మించి 99 శాతం ఇళ్లకు మం చినీటి కనెక్షన్లు ఇచ్చాం. ఇవేగాక రూ.2 కోట్లతో ఎకో పార్కు, రూ.100 కోట్లతో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు, రూ.8 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రూ.1.35 కోట్లతో మటన్, చికెన్ ఫిష్ మార్కెట్లు, రైతు బంధు కింద 72,105 మంది రైతులకు రూ.682.71 కోట్లు అందించాం.

విద్యా రంగానికి పెద్దపీట వేశాం. నూతన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, రూ.180 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశాం. నర్సింగ్ కళాశాల లను మంజూరు చేయించాం. ధన్వాడ, కోయిల్‌కొండ, దామరగ్గి, నారాయనేట జూని యర్ కళాశాలలకు ఒక్కో దానికి రూ. 2.25 కోట్లు, కోయిలకొండ కేజీబీవీకి రూ.2.25 కోట్లు, గ్రామ పంచాయతీల భవన నిర్మాణా లకు, మౌళిక సదుపాయాలకు రూ.12.13 కోట్లతో 61 పనులు చేశాం. నియోజకవర్గంలో 45 తండాలను గ్రామ నూతన పంచాయతీ లుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జిల్లా కేంద్రంలో సంత్‌సేవాలాల్ బంజరా భవన్ నిర్మాణానికి 1000 గజాల స్థలంలో పాటు రూ.కోటి నిధులు మంజూరీ చేశాం. కోయిల కొండ మండల కేంద్రంలో సంత్‌సేవాలాల్ భవన్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు విలువ చేసే వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడం జరిగింది.

కరాటే విద్యార్థుల ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థులతో మాస్టర్ జహంగీర్ పాషఖాద్రీ

మహబూబ్‌నగర్ క్రీడలు: ఈనెల 26, 27 తేదీల్లో జడ్చర్ల పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి ఇన్విటేషన్ కరాటే పోటీల్లో కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతి భచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో వైట్‌బెల్టు విభాగంలో ఎండి.ఓవేస్, మెహ్వాష్‌ఖాన్, బ్రౌన్ బెల్టులో సూఫియాన్‌అ లీ, నవీన్‌కుమార్, మహ్మద్ సాబీర్‌పాష బం గారు పతకాలు, ఎండి.ఫర్హాన్‌అలీ రజత పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థు లను జహంగీర్‌పాషతోపాటు అకాడమీ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పరిశీలన



దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలట్ పెసిలీటేషన్ కేంద్రాన్ని సోమవారం జిల్లా సాధరణ ఎన్నికల పరిశీల కులు సంజయ్‌కుమార్ మిశ్రా పరిశీలించారు. ఈ సంద ర్భంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. బ్యాలెట్ బాక్సుకు గట్టి భద్రత కల్పించాలని సూచించారు.

తమ్ముడిగా, సేవకుడిగా పనిచేస్తా


నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మిథున్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ/పాలమూరు: తనను గెలిపిస్తే ఒక తమ్ముడిగా, సేవకుడిగా పనిచేస్తానని బీజేపీ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి జిల్లాకేంద్రంలోని 28, 42వ వార్డుల పరిధిలోని కురిహినిశెట్టి కాలనీ, కొమ్ముగేరి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు డబ్బు, మం దు తెచ్చి తమ ఓటును కొనే ప్రయత్నం చేస్తారని అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దన్నారు. పాలమూరులో వ్యాపారం చేసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఉచిత వైద్యం, విద్య అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కిం ద కేంద్ర ప్రభుత్వం రూ.పది లక్షల వరకు వైద్య బీమా సౌకర్యం కల్పి స్తోందన్నారు. 'ఉజ్వల' గ్యాస్ కనెక్షన్ ఉన్న వారికి ఏడాదికి నాలుగు సిలిం డర్లు ఉచితంగా ఇస్తామన్నారు. కాగా, పెద్ద శివాలయం ప్రాంతం లో అభ్యర్థి సతీమణి రిషికారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేశారు.

మిథున్‌రెడ్డి సమక్షంలో సోమవారం పద్మావతి కాలనీలో హన్వాడ మం డలం బుద్దారం, గుడి మల్కాపూర్ గ్రామాలకు చెం దిన మహిళలు, యువకులు బీజేపీలో చేరారు. ఈ సం దర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే రాబోయే రోజుల్లో పాలమూరులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేస్తామన్నారు. కాలుష్యం లేని పరిశ్రమలు తీసుకువస్తానని తెలిపారు. చదువుకున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం చేస్తానని వెల్లడించారు.

నేడు ప్రజా ఆశీర్వాద ర్యాలీ: నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి మంగళవారం పాలమూరు ప్రజా ఆశీర్వాద ర్యాలీ నిర్వహించనున్నారు. జిల్లా కేం ద్రంలోని అప్పన్నపల్లి బ్రిడ్జి దగ్గరి నుంచి హన్వాడ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు.


కొమ్ము గేరిలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి